teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 101 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 19 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ట్రాఫిక్ భద్రత అంటే ప్రాణాలు కాపాడటం




06

- నగర అభివృద్ధికి ట్రాఫిక్ పరిస్థితులు కీలకం
- జల్ విహార్‌లో సదస్సు ప్రారంభించిన గవర్నర్
- సదస్సులో విధాన నిర్ణేతలు, నిపుణులు, అధికారులు
- నగర భద్రతా మండలి, హైదరాబాద్ పోలీసుల సహకారం
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

# తెలంగాణలో వన మహోత్సవం



- 2025 సం.కి 18.03 కోట్ల మొక్కల లక్ష్యం
- ఇప్పటివరకు 13.84 కోట్ల మొక్కలు నాటడం పూర్తి
- మొక్కలు నాటిన ప్రాంతాలకు జియో ట్యాగింగ్
- అటవీ విస్తీర్ణం పెంపుపై సర్కార్ ప్రత్యేక దృష్టి



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు నిర్వహించతలపెట్టిన 2025-సంవత్సర వన మహోత్సవం ఉన్నతాధికారులు సమీక్ష చేశారు. ఇప్పటివరకు మొక్కలు నాటిన ప్రాంతాలకు జియో టాగింగ్ పూర్తయినట్టు

మిగతా 2 లో



# తెలంగాణలో భారీ వర్షాలు

## మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

## మరత్వాడా మీదుగా ఉపరితల ఆవర్తనం



2

- బంగాళాఖాతం వైపు విస్తరించిన ద్రోణులు
- గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాలకు వర్ష సూచన
- ట్రాఫిక్ అంతరాయాలు, లోతట్టు ప్రాంతాలు జలమయం
- ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



రాష్ట్రంలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు గాలి వేగం గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో రాష్ట్రంలో అంతటా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గత రెండు రోజులుగా హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిశాయి.



## 10 వేల మందితో 63 అడుగుల బతుకమ్మ

ఎల్బీ స్టేడియంలో గిన్నిస్ బుక్ రికార్డుకు ప్రయత్నం
బతుకమ్మ వైభవాన్ని చాటేందుకు సన్నాహాలు
గాంధీ భవన్‌లో సమీక్షా సమావేశం
రాష్ట మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన

.. వివరాలు 7లో

## దసరా, బతుకమ్మకు 7,754 స్పెషల్ బస్సులు

### పండుగల రద్దీని దృష్టిలో ఉంచుకొని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం

377 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం
సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు సర్వీసులు
ఈ మేరకు ఎండీ సజ్జనార్ వెల్లడి

02






## దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ పోలీసులు

విద్యార్థులకు పోలీసుల పనితీరు, అవగాహనా క్రమశిక్షణ, నైతిక నాయకత్వం, ప్రజా సేవతో ముందుకు వెళ్ళాలి
అమెరికా జీడీపీలో భారతీయుల పాత్ర కీలకం
తెలంగాణ డీజీపీ జితేందర్

.. వివరాలు 7లో



## పాతబస్తీనే అసలైన హైదరాబాద్

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి
వర్షాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

.. వివరాలు 7లో

## మోడీ జన్మదినం సందర్భంగా చలో జీతే హై చిత్రం ప్రదర్శన



02

మోడీ బాల్యం నాటి సంఘటన ఆధారంగా రూపొందిన చిత్రం
2018లో అత్యధికంగా వీక్షించబడిన లఘు చిత్రాలలో ఒకటి



## తెలంగాణ విద్యార్థులకు బ్రిటన్ స్కాలర్‌షిప్‌లు..

### ఉపాధ్యాయులకు శిక్షణ

02

- తెలంగాణ, బ్రిటన్ మధ్య విద్యా, సాంకేతిక సహకారం
- సీఎం రేవంత్ రెడ్డితో భేటీలో బ్రిటన్ హైకమిషనర్ కామరూన్

## జగన్‌తో భేటీపై ప్రచారం అవాస్తవం

- రాజీనామాపై ప్రచారంలో నిజం లేదు
- ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర ఇది
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ పర్యటనపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. గురువారం ఆయన మీడియాతో

మిగతా 2 లో

## జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా..

- కేటీఆర్‌పై పొంగులేటి ఎద్దేవా
- మూడున్నర సం.ల తర్వాత ఇండియాలో ఉంటావా?
- కేటీఆర్‌పై విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి

02





## రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌కు షాక్

- హైకోర్టు వారెంట్, ప్రభుత్వ నోటీసులు
- ప్రోటోకాల్ ఉల్లంఘనపై వివరణ కోరిన ప్రభుత్వం
- చర్చనీయాంశంగా మారిన ఐఏఎస్ వ్యవహారం

02

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సిబ్బంది వీపున స్కానర్‌లు


రైల్వే సిబ్బంది వినూత్న ప్రచారం
దసరా రద్దీని తగ్గించడానికి రైల్వే శాఖ కీలక నిర్ణయం

02



## మరో వివాదంలో రామ్ గోపాల్‌వర్మ

- రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో మరో కేసు నమోదు
- దహనం వెబ్ సిరీస్‌పై రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఫిర్యాదు
- కొన్ని సన్నివేశాలు తానే చెప్పినట్లుగా ఉందని ఆరోపణ
- ఇప్పటికే కోర్టు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న వర్మ



02

# తెలంగాణలో భారీ వర్షాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు గాలి వేగం గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో రాష్ట్రంలో అంతటా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గత రెండు రోజులుగా హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిశాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. హైదరాబాద్ జిల్లాతో పాటు సిద్దిపేట, జగిత్యాల, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

**వర్షాలకు కారణాలు**

మరఠ్వాడా ప్రాంతం మీదుగా ఉపరితల ఆవర్తనం ఇంకా కొనసాగుతోంది. ఇది సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ. నుంచి 3.1 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. దక్షిణ మహారాష్ట్ర నుంచి పశ్చిమ మధ్య, నైరుతి బంగాళాఖాతం వరకు విస్తరించిన ద్రోణి తెలంగాణ, రాయలసీమ మీదుగా వెళ్తోంది. ఇది సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఉంది. మరో ద్రోణి మధ్యప్రదేశ్ నుంచి తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా నైరుతి బంగాళాఖాతం వరకు కొనసాగుతోంది. ఇది సగటు సముద్ర




మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ఉంది. ఈ వాతావరణ పరిస్థితుల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కొనసాగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఈ వర్షాల వల్ల నగరంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.

# మరో వివాదంలో రామ్ గోపాల్ వర్మ

హైదరాబాద్, సెప్టెంబర్ 18 9తీన్మార్ న్యూస్): తెలుగు ఇండస్ట్రీలో వివాదాస్పద దర్శకుడు ఎవరని సెర్చ్ చేస్తే లిస్టులో అగ్రస్థానంలో రామ్ గోపాల్ వర్మ పేరు ఉంటుంది. ఈ విషయంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. గతంలో సంచలన దర్శకుడిగా పేరుగాంచిన రామ్ గోపాల్ వర్మ గత కొంది సంవత్సరాలుగు వివాదాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిపోతున్నారు. ఈ క్రమంలో ఏపీ రాజకీయాల్లో వేలు పెట్టిన ఆర్జీవీ నేటికి కోర్టు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇది చాలదు అన్నట్లు తాజాగా రామ్ గోపాల్ వర్మ మరో వివాదంలో చిక్కుకున్నాడు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ లో ఆయనపై కేసు నమోదు అయింది. ఇటీవల ఆయన తీసిన 'దహనం' వెబ్ సిరీస్ పై రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అంజనా సిన్హా ఫిర్యాదు చేసింది. దీంతో ఆర్జీవీపై ఐదు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీఎస్ అధికారి అంజనా సిన్హా తన ఫిర్యాదులో మావోయిస్టులపై తీసిన వెబ్ సిరీస్‌లో తన పేరును ప్రస్తావించిన ఆర్జీవీ కొన్ని సన్నివేశాలు తానే చెప్పిన విధంగా తీశామని ఆర్జీవీ చెప్పుకొచ్చాడని, తనకు తెలియకుండా, తన ప్రమేయం లేకుండా తన పేరును వాడారని అంజనా సిన్హా ఫిర్యాదులో పేర్కొంది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌కు షాక్

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): వరుస వివాదాలతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు మరో షాక్ తగిలింది. బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదంలో ఆయనపై ప్రభుత్వం సీరియస్ అయింది. ప్రోటోకాల్ వివాదంపై లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని నోటీసులు పంపింది. బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి కలెక్టర్ ఆలస్యంగా హాజరయ్యారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విప్ ఆది శ్రీనివాస్ ను ప్రభుత్వం పంపించగా ఆయనకు స్వాగతం కూడా పలకలేదు. కలెక్టర్ తీరుపై ఆది శ్రీనివాస్ సీఎంవోకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఈ వివాదంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది.

**బుధవారంమే హైకోర్టు వారెంట్:**

ప్రోటోకాల్ వివాదం ఇలా ఉంటే బుధవారం మిడ్ మానేరు నిర్వాసితుడికి పరిహారం విషయంలో సందీప్ కుమార్ ఝాకు తెలంగాణ హైకోర్టు వారెంట్ జారీ చేసింది. తన ఇంటిని కోల్పోయిన చీర్లవంచకు చెందిన నిర్వాసితుడు వేల్పుల ఎల్లయ్య నష్టపరిహారం విషయంలో హైకోర్టు ఆదేశాలు పాటించనందుకు కలెక్టర్ కు వారెంట్ చేర వేసింది. బుధవారం హైకోర్టు వారెంట్, గురువారం ప్రభుత్వం నోటీసులతో ఐఏఎస్ సందీప్ కుమార్ ఝా తీరు ప్రభుత్వ, అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# దసరా, బతుకమ్మకు "7,754 స్పెషల్ బస్సులు"

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను బస్సులను నడపడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. అలాగే, తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6వ తేదిల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను సంస్థ ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్‌లో ప్రధాన బస్టాండ్లైన ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్‌తో పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్ బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడిపించనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఈ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. దసరా స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరించనుంది. ఈనెల 20తో పాటు 27 నుంచి 30 తేదివరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6వ తేదీల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే సవరణ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. అవి యధావిధిగా ఉంటాయి. బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది. గత దసరా కంటే ఈసారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్ లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం.



ముఖ్యంగా ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్, తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కూర్చీలు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. పోలీస్, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా సంస్థ అన్ని చర్యలు తీసుకుంటోంది. అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ఇబ్బందులు పడొద్దని ఆయన సూచించారు. టీజీఎస్ఆర్టీసీలో ఎంతో అనుభవం గల డ్రైవర్లు ఉన్నారని, వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తారని చెప్పారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను సంస్థ అధికారిక వెబ్ సైట్ tgsrtcbus.inలో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా..

ఖమ్మం, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు వచ్చాయో స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దాం అని అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంత కష్టపడుతున్నారో అందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు కనిపించనిది, వినిపించనిది. ప్రతిపక్షంలో కనిపిస్తుంది అంటే విడ్డూరం, హాస్యాస్పదంఅ ఉంది. విభజన సమయంలో రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాన పార్టీ





కాంగ్రెస్. నాడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింది. మా ప్రభుత్వం పేదోళ్లకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే కొంతమంది విషం కక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకు?. కమిషన్‌లు వచ్చే కాళేశ్వరం కట్టాలనుకున్నారు కానీ పేదోడికి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. పేదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు. పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే మీకు ఒళ్ళంతా విషం ఉంటుంది. రెండు పర్యాయాలు మీకు బుద్ధి చెప్పారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పాలి అని పొంగులేటి ఫైర్ అయ్యారు. మీ కుటుంబ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. మీ సోదరిమణి సమస్య, మీ బిడ్డ సమస్య (కేసీఆర్‌ను ఉద్దేశించి)ను మా సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే యత్నం చేస్తున్నారు. మొన్న ట్విట్టర్ టిల్లు ఏదో మాట్లాడుతున్నాడు. మూడున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికల గురించి కాదు మాట్లాడేది ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకో. మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు, దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, విషన్ గురించి నేను మాట్లాడను. కేటీఆర్ ముందుగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచి చూడు. బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా, ఫారిన్ వెళ్తావా చూడాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు. మీ దయ దాక్ష్యాణ్యాలతో ఎవరు బిఫామ్ తీసుకోలేదు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసినా ఏమి చేయలేకపోయాడు, నువ్వెంత బచ్చాగాడివి. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదు, ఇచ్చిన మాట కోసం నిలబడి నెరవేర్చే పార్టీ. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరు. తల కిందులూ పెట్టిన పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు వచ్చాయో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే సీట్లు వస్తాయి అని పొంగులేటి అన్నారు.

# తెలంగాణలో వన మహోత్సవం

మొదటి పేజీ తరువాయి



గుర్తించారు. ఈ సంవత్సరం 18.03 కోట్ల మొక్కలు టార్గెట్ పెట్టుకోగా 13.84 కోట్ల మొక్కలు ప్లాంటేషన్ పూర్తి చేసినట్టు వివరించారు. 77 శాతం టార్గెట్ పూర్తి చేసినట్టు స్పష్టం చేశారు. అయితే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్న విషయం తెలిసిందే. అటవీ అధికారులు సిద్ధం చేసిన పీపీటీనీ ప్రిన్స్‌పల్ సెక్రటరీ, పీసీసీఎఫ్ వీక్షించారు. సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని డిపార్టుమెంట్లలో ఈ మొక్కలు నాటుతున్నప్పుడు ఎదరవుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టి వచ్చింది. అయితే, గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని ఆదేశించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు.

# మోడీ జన్మదినం సందర్భంగా 'చలో జీతే హై' చిత్రం ప్రదర్శన

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జాతీయ అవార్డు గెలుచుకున్న చిత్రం, చలో జీతే హై, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జయంతిని పురస్కరించుకుని గురువారం దేశవ్యాప్తంగా లక్షలాది పాఠశాలలు మరియు దాదాపు 500 సినిమా హాళ్లలో ప్రదర్శించబడింది. ఇది ప్రధానమంత్రి మోడీ జీవితంలోని ఒక చిన్ననాటి సంఘటన నుండి ప్రేరణ పొందింది. ఈ చిత్రం స్వామి వివేకానంద తత్వశాస్త్రంతో బాగా ప్రభావితమై తన చిన్న ప్రపంచంలో మార్పు తీసుకురావడానికి కృషి చేసే నారు అనే చిన్న పిల్లవాడి కథను చెబుతుంది. విమర్శకుల ప్రశంసలు పొందిన ఈ చిత్రం మొదట 2018లో విడుదలై ఆ సంవత్సరంలో అత్యధికంగా వీక్షించబడిన లఘు చిత్రాలలో ఒకటి. ఈ లఘు చిత్రం 2019లో ప్రకటించిన 66వ జాతీయ చలనచిత్ర అవార్డులలో కుటుంబ విలువలపై ఉత్తమ నాన్-ఫీచర్ చిత్రంగా జాతీయ అవార్డును గెలుచుకుంది. చలో జీతే హై చిత్రానికి మంగేష్ హడవాలే దర్శకత్వం వహించగా ఆనంద్ ఎల్. రాయ్ మరియు మహావీర్ జైన్ సమర్పకులుగా వ్యవహరించారు. నిస్వార్థత మరియు సేవ యొక్క సందేశంతో స్వామి వివేకానంద తత్వశాస్త్రం మరియు ఆలోచనలకు ఇది సినిమాటిక్ నివాళి అని సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. ఈ పునః విడుదల కొత్త తరానికి ఈ సందేశాన్ని ప్రభావవంతమైన రీతిలో వ్యాప్తి చేయడానికి సహాయపడుతుందని మంత్రిత్వ శాఖ ఆశిస్తోంది.

# తెలంగాణ విద్యార్థులకు బ్రిటన్

## "స్కాలర్‌షిప్‌లు.. ఉపాధ్యాయులకు శిక్షణ"

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): విద్యా, సాంకేతిక రంగాల్లో తెలంగాణకు మరింత సహకారం అందించడంతో పాటు రాష్ట్రానికి చెందిన మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇచ్చేందుకు భారత్ లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామరూన్ అంగీకరించారు. గురువారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామరూన్ భేటీ అయ్యారు. ఈ భేటీలో బ్రిటన్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిటన్ వర్సిటీల్లో చదివే తెలంగాణ విద్యార్థుల గురించి ముఖ్యమంత్రి వీరితో చర్చించారు.రాష్ట్రంలో తీసుకురాబోతున్న నూతన విద్యా విధానం డ్రాఫ్ట్ ను వీరికి సీఎం వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇచ్చేందుకు బ్రిటిష్ హై కమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. యూకేలో చదువుతున్న తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం యూకే యూనివర్సిటీలు హైదరాబాద్ లో కార్యకలాపాలు నిర్వహించేలా చూడాలని సీఎం కోరారు. అలాగే మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటి,న్ కంపెనీలు భాగస్వాములు కావాలని, బీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీలో పెట్టుబడులకు ముందుకు రావాలని ఆహ్వానించారు. సీఎం విజ్ఞప్తులపై బ్రిటిషన్ హై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ– యూకే మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు సహకరించేందుకు హామీ ఇచ్చారు.

# జగన్‌తో భేటీపై ప్రచారం అవాస్తవం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్‌ను కలవడానికి వెళ్తున్నానని తనపై ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎలాంటి నిజం లేదు. తాను జగన్‌ను కలవడానికి వెళ్లడం లేదు. మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ఇంట్లో ఫంక్షన్‌కు వెళ్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి నేను రాజీనామా చేస్తున్నానని కూడా ప్రచారం చేస్తున్నారు. ఇదంతా నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్ర. దయచేసి తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మొద్దు.

సోషల్ మీడియాలో నా మీద జరిగే అసత్య ప్రచారాలను నమ్మొద్దు అని రాజగోపాల్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో తన అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి? అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సిబ్బంది వీపున స్కానర్‌లు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): దసరా వేళ రైల్వే ప్రయాణికులకు శుభవార్త. పండుగల సందర్భంలో రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ పెరుగుతోంది. టికెట్ల విషయంలో ఇటు ప్రయాణికులు, అటు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలోనే రద్దీకి చెక్ పెట్టేలా రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ కోసం కౌంటర్ల వద్ద క్యూలో నిలబడి సమయం వృథా చేసుకోకుండా, యూటీఎస్ మొబైల్ యాప్ ద్వారా అన్ రిజర్వ్‌డ్ టికెట్లు నేరుగా పొందే సౌకర్యం అందుబాటులో ఉందని రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారానే టికెట్‌ను స్కాన్ చేసి ప్రయాణం కొనసాగించవచ్చని సూచించారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రైల్వే సిబ్బంది వీపున స్కానర్‌లు అమర్చుకుని స్కాన్ చేసి అన్ రిజర్వ్‌డ్ టికెట్లు తీసుకోవాలంటూ ప్రయాణికులకు వినూత్న అవగాహన కల్పిస్తూ విజ్ఞప్తి చేస్తున్నారు. పండుగల రద్దీని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ డిజిటల్ సదుపాయాలను ఉపయోగించుకోవాలని రైల్వే శాఖ ప్రయాణికులను కోరింది.

# బిఆర్ఎస్ లో చేరిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు

## గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన పలువురు బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో బిజెపి గ్రామ అధ్యక్షులు బండి ఉదయ్ కిరణ్, తాళ్ల ప్రదీప్, బూత్గ కమిటీ అధ్యక్షులు గురజాల శివరాజు, బొజ్జమ్ శివ, కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షులు చెన్న రాజేందర్ తదితరులు చేరారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. యూరియా దొరకక రైతులు చెప్పులను క్యూ లైన్ లో పెట్టే దుస్థితి వచ్చిందని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ఆగిపోయిందని, 420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలు కాలేదని ఎద్దేవా చేశారు.వచ్చే స్థానిక సంస్థల పోరులో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలని, మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచులు సుమాల శ్రీనివాస్, బయ్యా రాజేందర్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



దామెర, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్కెళ్ళ సునీల్ తల్లి సౌందర్య, మస్న ఉప్పలయ్యలు కొద్దిరోజుల క్రితం మృతిచెందగా నేడు వారి కుటుంబసభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించిన బడే నాగజ్యోతి



ఏటునాగారం, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ఏటురునాగరం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నూరి మల్లయ్య మరణించగా ఈరోజు సంవత్సరీకానికి కార్యక్రమానికి హాజరైన మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి. వారి వెంట సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రామ్ నరసయ్య, రామన్నగూడెం మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, మాదరి రామయ్య, గద్దల శ్రీరాములు, కారం పోషాలు, కాట లక్ష్మీ నరసయ్య, మాదరి రాంబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, గద్దల తిరుపతి, రాంబాబు, రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సోదరుడి అంత్యక్రియలో పాల్గొన్న పోరిక గోవింద్ నాయక్

ములుగు, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ములుగు మండలం అన్నంపల్లి గ్రామానికి చెందిన పోరిక రమేష్ సంగెం మండలంలోన్ని ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. నిన్న సాయం కాలం హనుమకొండ పట్టణంలో రోడ్డు ప్రమాదానికి గురై మరణించ గా ఈరోజు రమేష్ అంత్యక్రియలు అయన స్వగ్రామమైన అన్నం పల్లెలో జరగరా సోదరుడి అంతిమ యాత్రలో పాల్గొని పాడేమోసి అంత్యక్రియలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్.



# భూపాలపల్లి పట్టణాన్ని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి పట్టణాన్ని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ దసరా పండుగల ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలను జిపిఎస్ ట్రాక్టర్ ద్వారా పర్యవేక్షణ, సిబ్బంది సమయపాలన, ఖాళీ ఇంటి స్థలాలు పరిశుభ్రంగా ఉంచడం, వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ, ప్రధాన రహదారి డివైడర్ లో మొక్కలు సంరక్షణ, వ్యర్థాలు నుండి వర్మీ తయారు, చిన్నారుల పార్కు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పక ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని వార్డు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. వార్డు అధికారులు నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ సైక్లింగ్ వస్తువులు విక్రయాలు, తడి చెత్తను వర్మీ తయారు చేసి మొక్కలకు వినియోగించడం, విక్రయాలు ద్వారా ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డివైడర్ లో నాటిన మొక్కలు వంగిపోకుండా సపోర్ట్ గా కర్రలు పెట్టాలని అన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని, పంపిణీ వివరాలు రిజిస్టర్ లో నమోదులు చేయాలని తెలిపారు. ఖాళీగానున్న ఇంటి స్థలాలు పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత స్థల యజమానులదేనని అలాంటి స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని, నిర్దేశించిన సమయంలో పరిశుభ్రం చేయకపోతే మున్సిపాలిటీ నుండి పరిశుభ్రం చేపించి జరిమానా విధించాలని స్పష్టం చేశారు. దుకాణాల ముందు వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలు వేస్తే జరిమానా విధించాలని తెలిపారు. మాంసాహార దుకాణాల నుండి వ్యర్థాలు ఆరుబయట వేయకుండా అవగాహన కల్పించాలని, రహదారుల వెంబడి, ఆరుబయట వేస్తే జరిమానా విధించాలని ఆదేశించారు. వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా అవగహన కొరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటి పన్నులు వసూళ్లు నూరు శాతం జరగాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలో చిన్నారుల కోసం పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనతరం నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం, ఆడిటోరియం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, ప్రహరి నిర్మాణానికి ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు.

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వార్డుల వారీగా సక్రమమైన ఏర్పాట్లు చేయాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాల్లో మహిళలు బతుకమ్మలు ఆడే ప్రాంతాలను గుర్తించి పారిశుద్ధ్య కార్యక్రమాలు, విద్యుత్ సౌకార్యం కల్పించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ఘాట్ వద్ద ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 30వ తేదీన జరిగే సద్దుల బతుకమ్మ, 2వ తేదీన జరిగే దసరా వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఏ ఈ మానస, డిపిఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనా.. లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా...?

## ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి

### బిఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న



ములుగు, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం వహిస్తోందని బి ఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. సందర్భంగా భూక్య జంపన్నమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర శస్త్రచికిత్సలు వాయిదా పడుతున్నాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు డబ్బుల కోసం తల్లడిల్లుతున్నారు. ఇది ప్రజా పాలన..? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా..? అని జంపన్న మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం తెలంగాణ పేదలకు ఆపన్నహస్తమని, దాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాలు, బకాయిల పేరుతో నిరపరాధుల ప్రాణాలు బలిగాకూడదని జంపన్న హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు అని జంపన్న హెచ్చరించారు.

# విద్య, సౌకర్యాలు అందించడంలో బాధ్యతగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): అందరికీ విద్య, సౌకర్యాలు అందించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో మంచినీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, మరమ్మతులు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుపై పంచాయతీరాజ్, విద్యా, మహిళా సంక్షేమ, డిఆర్డీఓ, గిరిజన, టిజి డబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సమయానికి సమర్పిస్తే నిధులు మంజూరు సులభమవుతుందని తెలిపారు. అందరికీ విద్య అందాలంటే పాఠశాలల్లో మంచి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులకు అనువైన వాతావరణం కల్పించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలకు ప్రాధాన్యతనిస్తూ మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు సమయానికి సమర్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాల్లో నూరు శాతం విద్యుత్తు, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ రామకృష్ణ, పీఆర్ డిఈ లు సాయిలు, రవికుమార్, టిజి డబ్ల్యూ ఐడిఓసి డిఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దేశీరాం



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దేశీరాం అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి పథకానికి సంబంధించిన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ పురుషోత్తం ముఖ్య అతిదిగా పాల్గొని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీరాం ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్, బ్లాక్ లెవల్ ట్రైనర్స్ లకు ఆది కర్మ యోగి పథకంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంక్షేమ అధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గిరిజన గ్రామాల ప్రజలకు వాటి యొక్క ప్రతిఫలాలను అందేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా మాస్టర్ ట్రేడర్స్ బ్లాక్ మాస్టర్ ట్రేనర్స్ లకు ఈ యొక్క కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రతి అంశాన్ని ట్రైనింగ్ ద్వారా తెలపడం జరిగింది. ఈ ట్రైనింగ్లో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆర్.బాస్కర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎ.శ్రీకాంత్, సి.డి.పి.ఓ నిలోఫర్ అజ్మీ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు, డాక్టర్ చటర్జీ, నాగరాజు, బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని బాలుర, బాలికల వసతి గృహాలను, విద్యార్థులకు సంబందించిన స్టడీ మెటీరియల్ ను, చుట్టూ పరిసరాలు పరిశీలించారు. చుట్టుప్రక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, త్రాగు నీరు, తదితర వాటిని తనిఖీ చేసారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థుల్లో పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ఉపాద్యాయులు విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై పట్టు సాదించేలా కంప్యూటర్ విద్యనూ బోదించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై కలెక్టర్ అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, మెరుగైన విద్యాప్రమాణాలు అందించేందుకు తీసు కుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని అందుకోసం పాఠశాల ప్రాంగణంలో అనువైన స్థలాలను గుర్తించి చదును చేసి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు శ్రమించాలన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవమని, విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని అన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సీరోల్ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ పున్నంచందర్, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ సంతోష్ సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారి, ఆర్.ఐ లు సుమతి, శ్రావణి, గ్రామ పాలన అధికారి వీరస్వామి ఉపాద్యాయులు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో మినీ జాబ్ మేళా

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 20 సెప్టెంబర్ 2025 (శనివారం) రోజున జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సహకారంతో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఈ జాబ్ మేళాలో 10 ప్రముఖ కంపెనీలు పాల్గొని, దాదాపు 500 ఖాళీలకు నేరుగా ఇంటర్వ్యూ నిర్వహించి, యోగ్యులైన అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఉదయం 9:30 గంటల నుండి పట్టణంలోని ఆర్.టి.సి బస్ స్టాండ్ సమీపంలో కేసముద్రం రోడ్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యందు నిర్వహించబడుతుందని ఇందుకు SSC, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, గ్రాడ్యుయేట్, బి.టెక్, యం.టెక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళా లో పాల్గొనవచ్చని ఈ జాబ్ మేళాలో అక్సిస్ బ్యాంక్, హిమాలయా వెల్నెస్, టెలిపర్ఫార్మెన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, HRH, ఎంపవర్ సర్వీసెస్, వీలీడ్ స్టాఫింగ్, ముత్తూత్ మైక్రోఫిన్, 24/7 జాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలలో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు పోస్టుకు తగిన మంచి జీతభత్యాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ రెజ్యూం తో పాటు, విద్యా ధృవపత్రాలు (జిరాక్స్), ఐడి ప్రూఫ్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మునుపటి ఉద్యోగ రికార్డులు (ఉన్నట్లయితే) తో ఈ జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు మహబూబాబాద్ జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా అధికారి తెలిపారు.

# జిల్లా రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు

## పలు వాహనాలకు రోడ్ టాక్స్ లేనందున కేసులు



ములుగు జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లకు శిక్షణ కార్యక్రమం లో భాగంగా ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి ఇద్దరు అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిక్షణ కొరకు రావడం జరిగింది. ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా పలు వాహనాలకు రోడ్ టాక్స్ సరియైన పేపర్లు లేనందున కేసులు రాయడం జరిగింది ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణాశాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫర్హాన్ అనీఫ్ మరియు సవారి గౌతమ్ కానిస్టేబుల్ ప్రభాకర్ పాల్గొన్నారు

# మండలంలో పారిశుద్ధ్య పనులు త్వరగా చేపట్టాలి

## బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రాజు యాదవ్



మల్లంపల్లి, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మల్లంపల్లి మండలం పరిధిలోని 10 గ్రామపంచాయతీ లోని, అన్నిపల్లెల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు సౌకర్యాలు కల్పించాలి. జెడిమల్లంపల్లి ఎంపీడీవోకి పారిశుధ్య పనులు మరియు బతుకమ్మ, దసరా పండుగకు సౌకర్యాలు కల్పియాలని, బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రిరాజుయాదవ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ను కలిసి, 10 గ్రామపంచాయతీలో పారిశుధ్య, సమస్యలు మరియు వీధిలైట్లు, దోమల, నివారణకు స్ప్రేయింగ్, నీటి నిల్వ ఉన్నచోట, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, మల్లంపల్లి మండల పరిధిలోని, అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, ముఖ్యంగా మల్లంపల్లి మెయిన్ రోడ్డుపై వీధిలైట్లులేక, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, అదేవిధంగా తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన, బతుకమ్మ మరియు దసరా పండుగ, సందర్భంగా పారిశుధ్య పనులు మరియు లైటింగ్స్ ఏర్పాటు చేయాలని, పండుగకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని, బతుకమ్మ గాట్ల వద్ద ప్రత్యేకమైన, లైటింగ్స్ సౌకర్యాలు, ఏర్పాటు చేయాలని, బిఆర్ఎస్ యువజన విభాగం తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు, కుక్కల సంపత్, కట్ల గణపతి, మాజీ వార్డ్ మెంబర్, బొమ్మ కంటి రమేష్, మరియు ఇతర కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇది దగా పడ్డ నేల

“బలిసినోడికి వంతపాడుతది”
ఫిర్ సే బోల్
అన్నలారా... తమ్ములారా...
అణచబడుతున్న తెలంగాణ
బిడ్డలారా...
ఉద్యమ రాదారుల్లో
యువకుల రక్తం చిందిస్తే...
సకల జనులమై...
సమ్మె సైరన్ మోగిస్తే
అందరమొకటై...
మిలియన్ మార్చ్ాయ్ నినదిస్తే
ఎండిన డొక్కలు ఆశలతో...
వంటా వార్పులు చేపడితే
పచ్చడి మెతుకులే దిక్కాయినై...
పచ్చని బతుకులే కరువైనై
బంగారు పంజర వలలో
చిక్కి గిల గిల మంటూ...
రెక్కలు విరిగిన పక్షుల్లారా
ఇది దగా పడ్డ నేల... దగా
పడుతున్న నేల...
బలిసినోడికి వంతపాడుతది...
బక్కపల్చనోన్ని తొక్కి పడ్తది
ఓట్లేసినం... ఒంగి ఒంగి
మసలుకున్నాం...
పట్టేడు నూకలు పెట్టనివాడు
పొత్తికడుపుల
తిప్పలనెట్ల తీరుస్తాడు
పొగరు నురగలు కక్కేవాడు...
కమ్మని బతుకుల కథలనెట్లల్లుతడు
ఈ మన్నులున్న దమ్మెందో మర్చిండు
ఇస్తరి మనదే.. అండ్లున్నా
బువ్వ మనదే...
మతలబు గైకోనపోతే
బరిబాత బజార్ల పెడతరు...
మళ్ళొక్కా మలుక
గుమ్మిగూడి జై కొడితే
బిడ్డడు గజ్జున వణుకాలె...



రచన: సురేష్ నూనేటి
9676457297, ఉమ్మడి వరంగల్

# నిరసనతో ఆగిపోయిన అభివృద్ధి ఇక మొదలు



## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి

### దారి మళ్ళిన నిధులు
### - కుంటుపడిన పట్టణ అభివృద్ధి
### ఇకనైన నీ మల్లింపులు
### ఆపి, అభివృద్ధికి కృషి చెయ్

భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జయశంకర్, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో,

అంబేద్కర్ చౌరస్తా నుండి 2 ఇంక్లైన్, ఓపెన్ కాస్ట్ వరకు తుఫిడీక్ నిధుల నుండి 6 కోట్లు మరియు CSR నిధుల నుండి 4 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసి, శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించడం జరిగింది, కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే %జూ=% నిధులు,రూ.4 కోట్లను వేరే మండలాలకి తరలించి పనులు జరుగుతున్న వాటిని ఆపివేసిన భూపాలపల్లి పట్టణ అభివృద్ధిని కుంటున్న పడేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై, అధికారుల నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ బస్ స్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు.

# 20 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ



## బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి

## అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు. గురువారం రోజున కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ, సమీక్షా సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. సెప్టెంబర్ 20 నుండి 26 వరకు వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ తో పాటు మరో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్, వాటర్ ప్యూరిఫికేశన్, శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకొనుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించిన అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకోవాలని అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకావాలని అన్నారు. అడిషనల్ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, డాక్టర్ పరికి సుధాకర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, బాల సదనం సూపరింటెండెంట్ కళ్యాణి, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సంగి చైతన్య విజయ్ కుమార్, సుజాత, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొని చిందేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

### ఘనంగా స్వాగతం పలికిన పెద్దకుంటపల్లి గ్రామస్థులు





భూపాలపల్లి, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు పెద్దకుంటపల్లి తండా గ్రామంలో బంజార, లంబాడీ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగను ఘనంగా నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాలలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, ఈ సందర్భంగా లంబాడీ సోదరీమణులతో కలిసి, ఉత్సాహంగా డాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులతో ఆర్బిట్రేషన్



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గురువారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన నెక్కొండ మండలంలోని తోపనపల్లి, ఆలంఖానిపేట రైతులతో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. భూములు కోల్పోయిన రైతులకు అవార్డ్ పాస్ చేసేందుకు ఈ ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా పోషణ మాసం మొదటి రోజున జిల్లా కలెక్టర్ ఛాంబర్ లోపోషణ మాసం గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సెంటర్ లోనే తినాలి అన్నారు, జిల్లా వ్యాప్తంగా పోషణ మాసం రోజు వారి ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జె. జయంతి, డిఆర్డిఓ ఎం. శ్రీను, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఇక్త తెధర్ అహ్మద్, డెమో అశోక్ రెడ్డి, హనుమకొండ (U) ప్రాజెక్ట్ సిడిపిఓ విశ్వజ, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, మహిళా సాధికారత మిషన్ శక్తి కోఆర్డినేటర్ కళ్యాణి పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు ప్రణాళికలు సిద్ధం చేయాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### జిల్లా లక్ష్యం 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు కలెక్టర్

### జిల్లా వ్యాప్తంగా 260 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, సుమారు 260 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లినర్లు, డ్రైయ్యర్ లు, త్రాగునీరు, టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 ప్రభుత్వం ధర నిర్ణయించిందని సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్(డయల్ మైక్రోమీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం గుర్తింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను, గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డిఎం సురేఖా, డిఆర్డీఓ రామిరెడ్డి , డిసి ఓ నీరజ, డిఎఓ అనురాధ, జిల్లా రవాణా అధికారి శోభన్, జిల్లా తునికల కొలతల అధికారి, రైస్ మిల్లర్లు అసోసియేషన్ ప్రతినిధులు, రవాణా గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిబంధనల మేరకు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

#### తహసిల్, ఎంపిడిఓ కార్యాలయాల తనిఖీచేసిన కలెక్టర్



దుగ్గొండి మండలంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షించి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన అర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యం కోసం పట్టుదలతో చదవాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### పరకాల లోని గురుకుల పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యం కోసం పట్టుదలతో చదివి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో తరగతి గదులు, కిచెన్, డార్మేట్రి, పరిసరాల ను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థినులను పాఠ్యాంశాలకు సంబంధించి తరగతి గదిలోని బోర్డు పై రాయించారు. విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులచేత పాఠ్యాంశాలను చదివించారు. ఆయా తరగతుల విద్యార్థినులతో మీ జీవిత లక్ష్యం ఏంటి, ఏం సాధించాలనుకుంటున్నారని అడగగా డాక్టర్, ఇంజినీర్స్ అవుతామని సమాధానమిచ్చా రు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంచుకున్న లక్ష్య సాధనకు మరింత కష్టపడాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తామన్నారు. విద్యార్థినుల అభ్యసన, పఠన సామర్థ్యం తక్కువగా ఉందని, అభ్యసన సామర్థ్యం పెంపొందించే విధంగా ఉ పాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరకాలలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వసతులు, విద్యార్థుల సంఖ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు




హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వద్దేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇ. వెంకట రామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయించాలి

### సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్



జనగామ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో 28,975 ఇందిరమ్మ ఇండ్లు చేపట్టడం జరిగిందన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు లబ్ది దారులకు కావాల్సిన సామగ్రి ఇసుక, కంకర, సిమెంట్ ధరలను లబ్దిదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయిస్తూ 100% ప్రగతి సాధించాలని, ఈనెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టేందుకు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిరుపేదలకు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో, పారదర్శకత తో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద చేపట్టిన ఇళ్లను పూర్తి చేయించడంలో లబ్ధిదారుల వెంట ఉండి ప్రోత్సహిస్తూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలలో జాప్యం తగదని సాంకేతిక సమస్యలుంటే తక్షణం పరిష్కరిస్తూ లబ్ధిదారులకు ఖర్చు తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాతృ నాయక్, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఈరోజు న్యూ ఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్, ప్రవాసీ భారతీయ కేంద్రం, మాల్చా లో నిర్వహించిన అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ మరియు బ్లాక్స్ ప్రోగ్రాం భవిష్యత్ దిశ వర్క్‌షాప్- కమ్ -మీటింగ్ కు హాజరయ్యారు. నీటి ఆయోగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాల ప్లానింగ్ సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత మండల ప్రోగ్రామ్‌లలో భాగంగా ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, ప్రాథమిక సదుపాయాలు వంటి రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షించారు. ఈ పురోగతిని సాధించటానికి ఎదుర్కొన్న సవాళ్లను చర్చించి, భవిష్యత్ దశల్లో కీలకమైన అభివృద్ధి సూచికలను సంపూర్ణంగా సాధించటానికి అవసరమైన చర్యలను పరిశీలించారు. రాష్ట్రాల ప్రాధాన్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఎదురయ్యే అడ్డంకులు, కావలసిన నూతన విధానాలపై కూడా చర్చలు జరిగాయి. అదేవిధంగా, ఏప్రిల్ 2026 నుండి అమలులోకి రానున్న ADP, ABP 2.0 కార్యక్రమాల రూపకల్పన పై సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత మండల ప్రోగ్రామ్‌లలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అనుభవాలను పంచుకున్నారు. అలాగే, తదుపరి దశల్లో జిల్లాకు అవసరమైన ప్రాధాన్యతా అంశాలను వివరించారు.

## విద్యతోనే ఉత్తమ భవిష్యత్

### కొత్త ఆవిష్కరణ లకు శ్రీకారం చుట్టాలి

### ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జనగామ జిల్లా లింగాలఘనపూర్ లోని మాడల్ స్కూల్ ను ఇంచార్జ్ కలెక్టర్, డిఈఓ పింకేష్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ లైబ్రరీ ని సందర్శించి బుక్స్ ను పరిశీలించారు. ఏ విధమైన పుస్తకాలు ఇష్టం అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీ లోని పుస్తకాలు సెలవుల్లో పిల్లలకు ఇచ్చి, సెలవుల తరువాత బుక్ రివ్యూ చేయించాలని సూచించారు. అటల్ టింకరింగ్ లాబ్ ను ను సందర్శించి ఇన్నోవాటివ్ ఆక్టివేటీస్ ని పరిశీలించి, 8 ఉత్తమ ఇన్నోవే షన్స్ వీడియోలను తయారు చేసి పంపవలసింది గా ఆదేశించారు. ఇంటర్మీడియట్ కెమిస్ట్రీ ప్రాక్టీకల్స్ జరిగే విధానాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు SSC,ఇంటర్ స్టూడెంట్స్ ను దత్తత తీసుకుని100 శాతం రిజల్ట్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి సత్యమూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడిఓ గౌసియా బేగం, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

జనగామ జిల్లా, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో క్రిస్టియన్ ప్రజల సమస్యలపై జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బెన్ షాలోమ్ లతో కలిసి రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ పోస్టర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద క్రిస్టియన్ సోదరులకు అందే విధంగా ప్రతి ఆదివారం చర్చ్ లలో తెలియజెప్పాలని సూచించారు.

అదే విధంగా సంఘాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. 4 అంశాలపై సమగ్రంగా చర్చించి పాస్టర్స్ కోరిన విధంగా ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి ముందుగా ప్రతి నియోజకవర్గంలో శ్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామన్నారు. చర్చ్ నిర్మాణాలకు అనుమతులు, కులధ్రువీకరణ పత్రాల మంజూరు కు ప్రభుత్వ నిబంధనల మేరకు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రిస్టియన్ లు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి తమ పరిధిలోని క్రిస్టియన్ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు విజ్ఞాపన పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు ఇవ్వాలన్నారు. తనకు వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జనాభా లెక్కల ప్రకారం సుమారు 6వేలు క్రిస్టియన్స్ ఉ న్నరన్నారు. జనగామ, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి నియోజక వర్గాలలో బరియల్ గ్రౌండ్ కు చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీలలో కమ్యూనిటీ హాల్స్ కేటాయించామని వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల మంజూరులో లక్ష్యాలను క్రిస్టియన్ లు సాధించాలన్నారు. చర్చ్ అనుమతుల కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్, జిల్లా లోని చర్చ్ ల పాస్టర్స్ పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాలు

### ప్రత్యేక నిపుణులతో వివిధ వ్యాధులకు వైద్య పరీక్షలు

### కుటుంబ ఆరోగ్యానికి మహిళల ఆరోగ్యం ముఖ్యం

### ఏ రోజు ఏ వైద్య నిపుణులు ఉంటారో షెడ్యూల్ విడుదల

### మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ విజ్ఞప్తి



వెంకటాపూర్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమములో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలియజేశారు సెప్టెంబర్ 19 (శు క్రవారం) మరియు (మంగళవారం) సెప్టెంబర్ 23 రెండు రోజులలో స్త్రీల వైద్య నిపుణులచే మహిళల సంబంధిత సమస్యలపై, సెప్టెంబర్ 24 (బుధవారం) పిల్లల వైద్య నిపుణులచే పిల్లలకు, సెప్టెంబర్ 27 (శనివారం) రోజున చర్మ సంబంధిత వ్యాధులపై, సెప్టెంబర్ 29 (సోమవారం) రోజున చెవి, ముక్కు, గొంతు సమస్యలపై నిపుణులచే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వైద్య శిబిరాలను సందర్శించే మహిళలందరూ తమ వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాల్సిందిగా కోరారు. కుటుంబంలో స్త్రీలు ఆరోగ్యంగా ఉన్నట్లయితే కుటుంబం బలంగా ఉంటుందని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను వెంకటాపూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ట్రాఫిక్ భద్రత అంటే ప్రాణాలు కాపాడటం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగర భద్రతా మండలి, హైదరాబాద్ నగర పోలీసుల సహకారంతో, నెక్లెస్ రోడ్‌లోని జల్ విహార్‌లో ట్రాఫిక్ రోడ్డు భద్రతా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సదస్సు విధాన నిర్ణేతలు, పరిశ్రమల నాయకులు, ట్రాఫిక్ నిపుణులు, చట్ట అమలు సంస్థలు, విద్యావేత్తలు, పౌర సమాజాన్ని ఒకచోట చేర్చి పట్టణ చలనశీలత రోడ్డు భద్రతకు సంబంధించిన సవాళ్లు భవిష్యత్తు పరిష్కారాలపై చర్చించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ ట్రాఫిక్ అంటే కేవలం రద్దీ గురించి కాదు, ప్రాణాలను కాపాడటం, జీవన సౌకర్యాన్ని మెరుగుపరచడం, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడమని, ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. నగరం గుర్తింపు, వృద్ధి దాని ట్రాఫిక్ పరిస్థితులతో విడదీయరాని విధంగా ముడిపడి ఉన్నాయని ఆయన గుర్తించారు. సురక్షితమైన సమర్థవంతమైన చలనశీలత ఆధునికత, సమగ్రత పురోగతిని ఈ అంశాలు ప్రతిబింబిస్తాయన్నారు.

# పాతబస్తీనే అసలైన హైదరాబాద్



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): వర్షాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ కాదు నిజమైన హైదరాబాద్ పాతబస్తీనే అని అన్నారు. వర్షాలకు మంగళవారం ఇద్దరు కొట్టుకుపోయారు. బుధవారం ఒకరు మరణించారు. ఏ బస్తీ చూసినా వర్షం నీటిలో మునిగిపోయాయి. ఇలాంటి పరిస్థితులతో నరగంపై కొంత నెగిటివిటీ స్ప్రెడ్ అయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం మళ్లీ భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# సింగరేణి గ్లోబల్‌కు ఎస్బీఐ ఆర్థిక చేయూత

**కొత్త ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకే రుణాలిస్తామన్న ఎస్‌బీఐ**




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసింది. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గురువారం ముంబాయిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్, సీజీఎం శైలేశ్ ఉన్నితన్‌లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎండీ బలరామ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించబోతోందని తెలిపారు. ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించిందన్నారు. దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా అధ్యయనం జరుపుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించిందన్నారు. అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లు, 5 వేల మెగావాట్ల సోలార్, థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోందని సీఎండీ వివరించారు. సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బీఐ సంస్థ సింగరేణితో మంచి అనుబంధం కలిగి ఉందన్నారు.

**ఎస్బీఐతో దశాబ్దాల బంధం.**

సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75% కార్మికులకు ఎస్బీఐలోనే ఖాతాలు ఉన్నాయి. అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బీఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తోంది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ ఎన్.బలరామ్ ఎస్బీఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

# నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

**నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్18 :** నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు-మోదీ వెల్లడించారు.

# 10 వేల మందితో 63 అడుగుల బతుకమ్మ



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): బతుకమ్మ పండుగను మరోసారి విశ్వ వ్యాప్తంగా చాటాలని ప్రభుత్వం సంకల్పించిందని దానిలో భాగంగా ఈనెల 28న ఎల్బీ స్టేడియంలో 10 వేల మందితో 63 అడుగుల ఎత్తున బతుకమ్మ పేర్చి గిన్నిస్‌బుక్‌లో ఎక్కే విధంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీక అని అన్నారు. బతుకమ్మ వేడుకలు ఈనెల 21 తేదీ నుంచి 30 వరకు జరుపుతున్నామని, రాష్ట్ర మహిళలంతా పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ స్ఫూర్తిని మరోసారి లోకానికి చాటాలని మంత్రి జూపల్లి విజ్ఞప్తి చేశారు. గురువారం గాంధీ భవన్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహణపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి జూపల్లితో పాటు టీపీసీసీ చీఫ్‌మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ వి.హన్మంతరావు నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగను ఈ నెల 21న వరంగల్ వెయ్యి స్తంభాల గుడి దగ్గర ప్రారంభం కార్యక్రమం ఉంటుందని, ఈ నెల 22 నుంచి 26 వరకు ప్రతి రెండు జిల్లాల్లో ఒక రోజు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 27 నుంచి 30 వరకూ హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలుంటాయని చెప్పారు. కవులను రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు రాయిస్తున్నట్లుగా మంత్రి తెలిపారు. బతుకమ్మ జరిగే ప్రాంతాల్లో ప్రత్యేకంగా డెకరేషన్ ఏర్పాట్లు ఉంటాయని, అంతే కాకుండా విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాటు చేస్తున్నామని జూపల్లి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బతుకమ్మలు ఆడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ వదిలేయకుండా బతుకమ్మలను నీళ్లలో కలిపే కార్యక్రమం చేయాలని మంత్రి జూపల్లి సూచించారు. తెలంగాణ సంప్రదాయం పద్దతుల్లో బతుకమ్మను పండుగను రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టడం శభప్రదమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. బతుకమ్మ చీరల పంపిణీ త్వరలో జరుగబోతోందని, నాణ్యమైన చీరలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. బతుకమ్మ వేడుకలు జరిగే తొమ్మిది రోజులు కాంగ్రెస్ శ్రేణులు ఎంగిలి పువ్వు నుండి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళాలని సూచించారు. సంప్రదాయ బద్దగా జరిగే బతుకమ్మ పండుగలో రకరకాల పాటలతో కాకుండా మన సంస్కృతిని ప్రతిభింబించే విధంగా రాజకీయాలకు అతీతంగా పండుగను నిర్వహించాలని మహేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

ఎల్బీ స్టేడియంలో పెద్ద ఎత్తున్న బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, బతుకమ్మ కుంట కోసం విహెచ్‌ఎంతో పోరాడారని, హైడ్రా సాయంతో బతుకమ్మకుంట ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిందన్నారు. బతుకమ్మ కుంటలో గతంలో మా మహిళా మణులు ఆడేవారని, బతుకమ్మ కుంట కబ్జాకు గురి అయింది, ఆ భూమి విషయంలో తనకు ఎన్నో ఆఫర్లు చేశారని ఆయన తాను వెనక్కి తగ్గలేదని మాజీ ఎంపీ వి. హనుమంతరావు అన్నారు. బతుకమ్మ కుంటపై సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పగానే వెంటనే స్పందించి హైడ్రా సాయంతో బతుకమ్మ కుంటను కబ్జా నుంచి కాపాడారన్నారు. హైడ్రా ఎంతో వేగంగా బతుకమ్మ కుంటను ఎంతో అందంగా బతుకమ్మ కుంట తయారు చేశార్నారు. ఈనెల 25న అక్కడ పెద్ద ఎత్తున బతుకమ్మను వేడుకలు నిర్వహిస్తున్నామని హన్మంతరావు చెప్పారు. గతంలో బతుకమ్మ కుంట కబ్జా అయిన తర్వాత కేసీఆర్ ను ఈ విషయంపై అడిగినా నిరుపయోగం అయిదని, వాళ్ల పార్టీ వారే కబ్జా చేశారని హన్మంతరావు ఆరోపించారు. దేశదేశాల్లో బతుకమ్మ ఆడిన కవితకు బతుకమ్మ కుంట కనిపించలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, కాంగ్రెస్ నేతలు కైలాష్, ఇందిరా శోభన్, సరితా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ పోలీసులు

**విద్యార్థులకు పోలీసుల పనితీరు, అవగాహనా**

**క్రమశిక్షణ, నైతిక నాయకత్వం, ప్రజా సేవతో ముందుకు వెళ్ళాలి**

**జ్ఞానం, విలువలతో కూడిన నాయకులగా కావాలి**

**విద్య కేవలం జ్ఞానం సంపాదన కాదు, అది వ్యక్తిత్వ వికాసం**

**అమెరికా జీడీపీలో భారతీయుల పాత్ర కీలకం**

**తెలంగాణ డీజీపీ జితేందర్**





తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): మన పనిని మనమే మూల్యాంకన చేసుకోవాలి. దేశ వ్యాప్తంగా పోలీసులు పనితీరు పట్ల నిర్వహించిన నివేదికలో తెలంగాణ పోలీసుల దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. గురువారం ఆయన వెంగళరావు నగర్‌లోని నలంద విద్యాసంస్థల్లో విద్యార్థులతో నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, నైతిక నాయకత్వం, ప్రజా సేవ పట్ల నిబద్ధతతో పని చేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. జ్ఞానం, విలువల ద్వారా మార్గనిర్దేశం చేయబడిన నాయకుల తరాన్ని మన విద్యా సంస్థలు మన దేశానికి అందించాలని అన్నారు. విద్యార్థులు, విద్యారంగంలో రాణించడమే కాకుండా, విలువలు, వ్యక్తిత్వంతో ఎదగాలని సూచించారు. విద్య అనేది జ్ఞానాన్ని సంపాదించడం గురించి మాత్రమే కాదు. స్వీయ-క్రమశిక్షణ, తెలివితేటలు, నైతిక విలువలతో వ్యక్తిత్వాన్ని రూపొందించడం గురించి కూడా అని చెప్పారు. విద్యార్థులు తమ అంతర్గత బలాలను పెంపొందించుకోవాలని, వారి నైతిక సామర్థ్యాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. జీవితంలో సరైన లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని క్రమశిక్షణతో విద్యాను అభ్యసించాలని వెల్లడించారు. మీలో ప్రతి ఒక్కరూ హనుమంతుడిలాగే మీలో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. హనుమంతుడు తన అపారమైన శక్తిని తనకు గుర్తు చేసే వరకు గ్రహించలేదు. అదేవిధంగా, చాలా సార్లు మీలో దాగి ఉన్న అసాధారణ ప్రతిభ, ధైర్యం, జ్ఞానం గురించి మీకు తెలియకపోవచ్చు. మేధస్సు వలనే అమెరికాలో మన భారతీయులు జనాభా 2 శాతం కానీ అమెరికా జీడీపీకి 8 శాతం అందిస్తున్నారని చెప్పుకొచ్చారు.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

**రాహుల్ విమర్శలను ఖండించిన ఈసీ**

**అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం**

**రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీా స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

# మెరిసిన మెండిస్ ద్వయం..

## సూపర్ 4లో శ్రీలంక, బంగ్లాదేశ్

ఆసియా కప్ చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జూలు విదిల్చింది. అఫ్గనిస్థాన్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఉఫ్‌మని ఊదేసి గ్రూప్ బీ నుంచి సూపర్ 4కు దూసుకెళ్లింది. తొలి రెండు మ్యాచుల్లో అతికష్టమ్మీద గట్టెక్కిన ఆ జట్టు అఫ్గన్‌పై మాత్రం చెలరేగిపోయింది. భారీ ఛేదనలో ఆదిలోనే కీలక వికెట్లు పడినా.. కుశాల్ మెండిస్(74 నాటౌట్), కమిందు మెండిస్(26 నాటౌట్) అఫ్గన్ బౌలర్ల ఎత్తులను చిత్తు చేశారు. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన కుశాల్ 17 వ ఓవర్లో సిక్స్, ఫోర్ బాది 17 రన్స్ పిండుకున్నాడు. ముజీబ్ ఓవర్లో కుశాల్ వరుసగా రెండు ఫోర్లతో లంక 6 వికెట్ల తేఆతో గెలుపొందింది.

చావోరేవో పోరులో అఫ్గనిస్థాన్ పోరాడి ఓడింది. మాజీ ఛాంపియన్ శ్రీలంకపై భారీ స్కోర్ చేసిన కాబూలీ టీమ్.. బౌలర్ల వైఫల్యంతో లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఓపెనర్ పథుమ్ నిశాంక(6)ను అజ్మతుల్లా ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత నబీ ఓవర్లో కమిల్ మిశారా సైతం వెనుదిరిగాడ. ఆ దశలో కుశాల్ పెరీరా(28), కుశాల్ మెండిస్(74నాటౌట్) కీలక భాగస్వామ్యంతో లంకను నిలబెట్టారు. పెరీరా తర్వాత చరిత్ అలసంక (17) ఇలా వచ్చి అలా వెళ్లాడు. దాంతో.. అఫ్గన్ జట్టు పోటీలోకి వచ్చింది. కానీ, కమిందు మెండిస్ (26 నాటౌట్)జతగా కుశాల్ రెచ్చిపోయాడు. నూర్ అహ్మద్



వేసిన 17 వ ఓవర్లో సిక్స్, ఫోర్ బాది 17 రన్స్ పిండుకున్నాడు. అనంతరం కమిందు సిక్సర్.. ముజీవ్ ఓవర్లో కుశాల్ రెండు బౌండరీలతో లంకను సూపర్ 4కు చేర్చాడు. బౌలింగ్ యూనిట్ వైఫల్యంతో అఫ్గన్ జట్టు ఇంటిదారి పట్టగా.. బంగ్లాదేశ్ సూపర్ 4కు దూసుకెళ్లింది.

టాస్ గెలిచిన అఫ్గనిస్థాన్ ఆదిలో తడబడినా ఆఖర్లో భారీ స్కోర్ చేసింది. శ్రీలంక బౌలర్లను కాచుకోలేక టాపార్డర్ వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయిన కాబూలీ టీమ్ మొహమ్మద్ నబీ(60) ఇబ్రహీ జద్రాన్(24) ఇన్నింగ్స్‌తో కోలుకుంది. వంద లోపే కుప్పకూలేలా కనిపించిన జట్టుకు కెప్టెన్ రషీద్ ఖాన్ (24) అండతో నబీ కొండంత స్కోర్ అందించాడు. తనదైన పవర్ హిట్టింగ్‌తో రెచ్చిపోయిన రషీద్ ఔటయ్యాక.. గేర్ మార్చిన నబీ 20వ ఓవర్లో చెలరేగిపోయాడు. వెల్లలాగేకు చుక్కలు చూపిస్తూ వరుసగా 5 సిక్సర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో.. అఫ్గన్ జట్టు లంకకు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించింది.

# ఐసీసీ నెం.1 బౌలర్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తి



భారత ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్థానం ఆసక్తికరంగా సాగింది. నాలుగేళ్ల కిందట యూఏఈలో జరిగిన టీ20 ప్రపంచకప్ 2021 మ్యాచ్ లో పాకిస్థాన్ చేతిలో ఘోర ప్రదర్శన చేసి జట్టు నుంచి ఉద్వాసనకు గురైన వరుణ్.. ఆ తర్వాత మూడేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ కు ఆడలేకపోయాడు. అయితే గత ఏడాది నవంబర్ నుంచి అంతర్జాతీయ టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి సత్తా చాటుతున్నాడు. కేవలం పది నెలల్లోనే ఈ ఫార్మాట్లో నెం.1 స్థానాన్ని దక్కించుకున్నాడు. తాజా ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ లో తను నెంబర్ వన్ పొజిషన్ కు చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించి మూడో భారత బౌలర్ గా రికార్డులకెక్కాడు. గతంలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మాత్రమే ఈ శిఖర స్థానాన్ని చేరుకుని, చరిత్ర సృష్టించారు. తాజాగా ఆ జాబితాలోకి వరుణ్ చేరుకోవడం పట్ల భారత అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.నిజానికి 2021 ప్రపంచకప్ లో తొలిసారి పాక్ చేతిలో ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ లో ఏకంగా పది వికెట్ల తేడాతో ఇండియా పరాజయం పాలై, ఆ తర్వాత ఏకంగా టోర్నీ నుంచే లీగ్ దశలో నిష్క్రమించింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ చేసిన వరుణ్ పై చాలా విమర్శలు వచ్చాయి. మిస్టరీ స్పిన్నర్ గా బరిలోకి దిగిన వరుణ్ ను పాక్ ప్లేయర్లు అలవోకగా ఎదుర్కొన్నారు. దీంతో తన కంటే తమ గల్లీ బౌలర్లు బాగా బౌలింగ్ చేస్తారని, తను మిస్టరీ స్పిన్నర్ అనడం జోక్ గా ఉందని పలువురు పాక్ మాజీ లు వేళాకోళం చేశారు. అయితే అప్పటి అవమానం నుంచి బౌన్స్ బ్యాక్ అయిన వరుణ్.. సైలెంట్ గా సత్తా చాటాడు. గతేడాది నవంబర్ లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ లో వరుణ్ ఆకట్టుకున్నాడు. అద్భుతమైన ఆటతీరుతో ఆ సిరీస్ లో మెరిశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ తో జరిగిన టీ20ల్లోనూ సత్తా చాటాడు. ఫైవ్ వికెట్ హాల్ ప్రదర్శన తోనూ తన సత్తా చాటాడు. ఆ తర్వాత ఏకంగా వన్డే జట్టులోకి వచ్చి, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టులో సభ్యునిగా కీలకంగా మారాడు. ఈ క్రమంలో టీ20, వన్డే జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. తాజాగా యూఏఈలోనే జరుగుతున్న ఆసియా కప్ లో తొలి రెండు మ్యాచ్ ల్లో రెండు వికెట్లు తీసి, నెం.1 బౌలర్ హోదాను దక్కించుకున్నాడు. నాడు యూఏఈలో హ్యుమిలేషన్ కు గురైన వరుణ్.. తాజాగా అదే గడ్డపై అటు చాంపియన్స్ ట్రోఫీ, ఇటు నెం.1 బౌలర్ కిరీటాలను ధరించాడు. రాబోయే రోజుల్లో టీమిండియా ఆడే మూడు ఫార్మాట్లలోనూ తను సభ్యునిగా కావాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు.

# పతకం లేకుండానే నిష్క్రమించిన అథ్లెట్లు

ప్రపంచ అథ్లెటిక్స్‌లో 2025 ఫైనల్స్?లో భారత జావెలిన్ త్రోయర్స్ నీరజ్ చోప్రా, సచిన్ యాదవ్ నిరాశపర్చారు. గురువారం జరిగిన ఫైనల్?లో అత్యుత్తమంగా ప్రదర్శన కనబర్చినప్పటికీ ఈ ఇద్దరూ పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించారు. సచిన్ ఆశలు రేకెత్తించినా, 4న స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. మరోవైపు నీరజ్ 8వ స్థానానికి పరిమితం అయ్యాడు. ఇక పారిస్ ఒలింపిక్స్? గోల్డ్ మెడల్ విజేత పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ కూడా పతకం లేకుండానే టోర్నీని ముగించాడు. అతడు 10వ స్థానానికి పరిమితం అయ్యాడు.స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా ఈ పోటీలో సాధించిన బెస్ట్ త్రో 84.03 మీటర్లు. దీంతో అతడు 8 ప్లేస్?కు పరిమితమై పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అయితే 2021లో టోక్యో ఒలింపిక్స్ తర్వాత, నీరజ్ చోప్రా పతకం లేకుండా ఏ ఈవెంట్‌నూ ముగించలేదు. గత నాలుగేళ్లలో మెడల్ సాధించకుండా టోర్నీ నుంచి నీరజ్ నిష్క్రమించడం ఇదే తొలిసారి. అలాగే ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 10వ స్థానంలో నిలిచాడు.భారత మరో ఆథ్లెట్ సచిన్ యాదవ్ ఈ ప్రపంచ అథ్లెటిక్స్ పోటీలో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. 86.27 మీటర్లు వ్యక్తిగత అత్యుత్తమ త్రో విసిరాడు.




**ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో జావెలిన్ త్రోలో గత విజేతల జాబితా ఇదే..**

1983–హెల్సింకి(వేదిక)–డెట్లెఫ్ మైఖేల్ (తూర్పు జర్మనీ)
1987–రోమ్–సెప్పో రాటీ (ఫిన్లాండ్)
1991–టోక్యో–కిమ్మో కిన్నునెన్ (ఫిన్లాండ్)
1993–స్టట్‌గార్ట్–జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
1995–గోథెన్‌బర్గ్–జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
1997–ఏథెన్స్–మారియస్ కార్బెట్ (దక్షిణ ఆఫ్రికా)
1999– సెవిల్లే–అకీ పార్వియైనెన్ (ఫిన్లాండ్)
2001–ఎడ్మంటన్– జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
2003–సైంట్–డెనిస్– సెర్గీ మకరోవ్ (రష్యా)
2005–హెల్సింకి–ఆండ్రస్ వర్నిక్ (ఎస్టోనియా)
2007–ఒసాకా–టెరో పిట్‌కమాకీ (ఫిన్లాండ్)
2009–బెర్లిన్–ఆండ్రియాస్ థోర్కిల్డ్‌సెన్ (నార్వే)
2011–డేగు–మతియాస్ డి జోర్డో (జర్మనీ)
2013–మాస్కో–విటెజ్స్లావ్ వెసెలీ (చెక్ రిపబ్లిక్)
2015–బీజింగ్–జూలియస్ యెగో (కెన్యా)
2017–లండన్–జోహాన్నెస్ వెట్టర్ (జర్మనీ)
2019 –దోహా–ఆండర్సన్ పీటర్స్ (గ్రెనడా)
2022 –యూజీన్–ఆండర్సన్ పీటర్స్ (గ్రెనడా)
2023–బుడాపెస్ట్– నీరజ్ చోప్రా (భారత్)
2025–టోక్యో–కెషోర్న్ వాల్కాట్ (ట్రినిడాడ్ అండ్ టొబాగో)

# ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శ్రేయాస్ అయ్యర్

టీమిండియాలో తిరిగి స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ కోల్పోయి కష్టాలు పడుతున్నాడు. లక్నోలో ఆస్ట్రేలియా–ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా–ఎ కెప్టెన్ అయిన శ్రేయాస్ అయ్యర్ మళ్లీ జట్టును నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ కోరీ రోచిచియోలీ బౌలింగ్‌లో కేవలం 13 బంతుల్లోనే 8 పరుగులు చేసి అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా దులీప్ ట్రోఫీలో అతను పెద్దగా రాణించలేకపోయాడు.శ్రేయాస్ అయ్యర్ గత మూడు ఇన్నింగ్స్‌లలో పెద్దగా స్కోర్ చేయలేకపోయాడు. దులీప్ ట్రోఫీ 2025లో సెంట్రల్ జోన్‌పై వెస్ట్ జోన్ తరపున ఆడుతూ, మొదటి ఇన్నింగ్స్‌లో 25 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 12 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ నిరాశాజనకమైన ఫామ్ ఆస్ట్రేలియా–ఎతో మ్యాచ్‌లోనూ కొనసాగింది. ఇది అతని టీమిండియాలో స్థానంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అయ్యర్ విఫలమైనప్పటికీ.. ఇండియా–ఎ జట్టులోని నలుగురు బ్యాట్స్‌మెన్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారు హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు బలమైన పునాది వేశారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నారాయణ్ జగదీషన్ 113 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 64 పరుగులు చేశాడు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ 44 పరుగులు చేసి, జట్టుకు మంచి ఆరంభం ఇచ్చాడు. సాయి సుదర్శన్ 124 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 73 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురేల్ కూడా హాఫ్ సెంచరీలు పూర్తి చేసి క్రీజులో నిలిచారు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఇండియా–ఎ జట్టు స్కోర్ 400 పరుగుల దగ్గరకు చేరుకుంది. మ్యాచ్ జరిగే సమయానికి, భారత్ 4 వికెట్ల నష్టానికి 383 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా–ఎ బ్యాట్స్‌మెన్లు ఆధిపత్యం కనబరిచారు. వారు 6 వికెట్ల నష్టానికి 532 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. వారి జట్టులోని ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సెంచరీలు సాధించారు. అయినప్పటికీ, ఇండియా–ఎ బ్యాట్స్‌మెన్లు కూడా ధీటుగా బదులిచ్చారు.. కానీ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ మాత్రం భారత జట్టుకు ఆందోళన కలిగించే విషయం.





# ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్‌ను ఓడించగలవు

**మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు**

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సాధించిన అద్భుతమైన విజయం అనంతరం పాక్ జట్టుపై విమర్శల పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్ జట్టును తీవ్రంగా ఏకిపారేశారు. ఈ వ్యాఖ్యలు తరచూ భారత జట్టుపై విమర్శలు చేసే షాహిద్ అఫ్రిదికి గట్టి సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్ పాకిస్థాన్ జట్టు బలహీనతను ఎత్తి చూపారు. భారతదేశంలో ఉన్న చాలా డొమెస్టిక్ జట్లు.. ఉదాహరణకు ముంబై, పంజాబ్ వంటి జట్లు కూడా పాకిస్థాన్ జట్టును ఓడించగలవని ఆయన అన్నారు. అంతే కాకుండా చాలా ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్ ను ఈజీగా ఓడించగలవని పేర్కొన్నారు. ఈ కామెంట్స్‌తో పాకిస్థాన్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసంరం ఉందని ఇర్ఫాన్ పఠాన్ సూచించారు.దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్థాన్ జట్టును కేవలం 127 పరుగులకే కట్టడి చేశారు. పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్‌లో షాహీన్ అఫ్రిది మినహా ఎవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం భారత బ్యాటర్లు లక్ష్యాన్ని కేవలం 15.5 ఓవర్లలోనే ఛేదించి విజయఢంకా మోగించారు. అభిషేక్ శర్మ తొలి రెండు బంతుల్లోనే 10 పరుగులు చేసి మ్యాచ్ పై తమ పట్టును చూపించారు. ఈ గెలుపు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచగా.. పాకిస్థాన్ జట్టు తమ ఆటతీరుపై ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

# భారత్‌కు మా క్రికెట్‌ను కూల్చే శక్తి ఉంది

**పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రాజా**



ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్, భారత్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంపై జరిగిన వివాదం అనంతరం మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని పీసీబీ చేసిన డిమాండ్ పాక్ క్రికెట్లో పెద్ద దుమారాన్నే రేపుతోంది. ఈ వివాదంపై పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రాజా కూడా స్పందించి బీసీసీఐపై ఆరోపణలు చేశారు. అయితే ఆయనే గతంలో భారత్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(%ూజదీ%) ఛైర్మన్ గా ఉన్న సమయంలో రమీజ్ రాజా భారత్‌ను ప్రశంసించారు. 2021లో రమీజ్ రాజా మాట్లాడుతూ.. "ఐసీసీ ఒక రాజకీయ సంస్థ. ఐసీసీ ఆదాయంలో 90 శాతం భారత్ నుంచే వస్తుంది. పీసీబీకి వచ్చే నిధుల్లో 50 శాతం ఐసీసీ నుంచే వస్తుంది. భారత్‌లోని వ్యాపార సంస్థలే పాకిస్థాన్ క్రికెట్‌ను నడుపుతున్నాయి. రేపు భారత ప్రధాని ఒక నిర్ణయం తీసుకుని పాకిస్థాన్‌కు ఎటువంటి నిధులు ఇవ్వకుండా ఆపేస్తే, ఈ క్రికెట్ బోర్డు కుప్పకూలిపోతుంది" అని రమీజ్ రాజా చెప్పారు అయితే ఇప్పుడు అదే రమీజ్ రాజా బీసీసీఐని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. భారత్–పాక్ మ్యాచ్ అనంతరం జరిగిన వివాదానికి పైక్రాఫ్ట్ కారణమని ఆరోపించారు. ఒకప్పుడు భారత క్రికెట్ శక్తిని పొగిడిన ఆయన ఇప్పుడు మాట మార్చడంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలనే పీసీబీ డిమాండ్ ను ఐసీసీ పట్టించుకోలేదు. ఈ క్రమంలో పాకిస్థాన్ జట్టు యూఏఈతో మ్యాచ్ ఆడి, కష్టపడి గెలిచి సూపర్–4కు చేరింది. ఈ విజయంతో సెప్టెంబర్ 21 దుబాయ్‌లో మళ్లీ భారత్‌తో తలపడనుంది. ఓ వైపు మ్యాచ్‌లకు ముందు వివాదాలు.. మరోవైపు పాక్ జట్టు ఆటతీరుపై ప్రశ్నలు ఉన్నప్పటికీ.. ఈ మొత్తం డ్రామా చివరకు ఇరు జట్ల మధ్య మరో రసవత్తరమైన పోరుకు దారి తీసింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463